అంతర్జాతీయ అటవీ దినోత్సవం

విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్, గూడూరు వన్యప్రాణి సంరక్షణ విభాగం తమ పరిధి లోని పలు రేంజ్‌లలో సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి కార్యక్రమాలతో శనివారం అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని నిర్వహించింది. పర్యావరణ సమగ్రతకు, సుస్థిర ఆర్థిక శ్రేయస్సుకు మధ్య ఉన్న విడదీయరాని సంబంధాన్ని నొక్కిచెబుతూ, ఐక్యరాజ్యసమితి ప్రకటించిన "అడవులు .. ఆర్థిక వ్యవస్థలు" అనే ప్రపంచ థీమ్‌కు అనుగుణంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలలో ప్రజల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో విద్యా ప్రచారం, పర్యావరణ సున్నిత ప్రాంతాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాలు ఉన్నాయి. మహబూబాబాద్, గూడూరు, బయ్యారం రేంజ్‌ల అటవీ శాఖ సిబ్బంది తమ తమ అధికార పరిధిలో ప్రజా అవగాహన ర్యాలీలను నిర్వహించారు. సిబ్బంది యూనిఫాంలో సమావేశమై, 'అంతర్జాతీయ

అటవీ దినోత్సవం 2026' అనే నినాదాన్ని కలిగి ఉన్న బ్యానర్లను ప్రదర్శిస్తూ పట్టణ ప్రాంతాల గుండా కవాతు చేశారు. ఈ సందర్భంగా అడవుల పర్యావరణ, ఆర్థిక ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. గంగారం రేంజ్‌లో ఉదయం స్థానిక పాఠశాలల అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటవీ శాఖ అధికారులు సమావేశమైన విద్యార్థులను ఉద్దేశించి అడవుల పర్యావరణ విధులు, వాటి పరిరక్షణలో శాఖ పాత్ర, అడవులు సమీప సమాజాలకు, విస్తృత ఆర్థిక వ్యవస్థకు అందించే వివిధ ప్రయోజనాల గురించి ప్రసంగించారు. గంగారం రేంజ్ పాఠశాలలో విద్యా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

శ్రమ ఎవరిది? శిలాఫలకాలు ఎవరివి?: హరీశ్‌రావు

విశ్వంభర, సిద్దిపేట: ముందుచూపుతోనే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి ప్రణాళికలు వేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వసతులన్నీ సమకూర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమైతే.. కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపనలు చేసిందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆయుష్ ఆస్పత్రులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు.'' బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే జిల్లా జైలుకు భూసేకరణ చేశాం. జైలు నిర్మాణం పూర్తయి రెండేళ్లయింది. ఇప్పుడు వచ్చి మీరు ప్రారంభిస్తున్నారు. శ్రమ ఎవరిది.. శిలాఫలకం ఎవరిది? ఇప్పటికీ రుణమాఫీ పూర్తి కాలేదు. నర్మెట్టలోనే 350 మంది రైతులకు రుణమాఫీ అవ్వలేదు. మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారు. రైతుబంధు బకాయిలు వెంటనే ఇవ్వాలని రైతుల తరఫున అడుగుతున్నా. పంటల బీమా ఇప్పటికీ చేయించలేదు. వర్షాలు, తుపానుల వల్ల నష్టపోయిన పంటలకు బీమా రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సిద్దిపేటకు ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు'' అని హరీశ్‌రావు ఆరోపించారు.

రామన్నపేటలో రంజాన్ వేడుకలు

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే చాందు నివాసం వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరికీ ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, పల్లివాడ, ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బత్తుల వెంకన్న, కోనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి నరసింహ, బాలగోని నరసింహ, ఆవుల నరేందర్, ఎండి అజాజ్ ఖాన్, మంటి లింగస్వామి, ఆవుల శ్రీధర్, రాస వెంకటేశ్వర్లు, బొలుగుల కృష్ణ, జాల అమరేందర్ రెడ్డి, నల్ల సైదులు, ఎండి మోసబ్ బాసాని రాజు, ఎండి ఆరిఫ్, లింగస్వామి పావిరాల నరసింహ, రైమహన్, భరత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వేం దంపతులకు ఉగాది శుభాకాంక్షలు

విశ్వంభర, కేసముద్రం: నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి దంపతులను పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బని శెట్టి విజయ వెంకటేష్ దంపతులు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఉదయం గచ్చిబౌలి రోలింగ్ హిల్స్ లోని వేం నరేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి, ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి మీ సేవలు అందడం ఆ దేవుని దయని, మన కేసముద్రం ప్రాంతం నుండి భారతదేశ స్థాయికి రాజ్యసభ మెంబెర్ గా ఆ స్థాయికి వెళ్ళడం మా అందరికీ,మన మండల ప్రజలకు సంతోషధాయకమని అన్నారు, ఈ కార్యక్రమంలో లోకేష్ అక్షర, ప్రతిష్టిత పటేల్ పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశ్వంభర, దోమ: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో రంజాన్ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సౌహార్దత, సోదరభావం పెంపొందాలని, అందరూ శాంతి సుఖాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాకొండ అంతిరెడ్డి, సర్పంచ్ విజయ పవన్ యాదవ్, మాజీ సర్పంచ్ సురేష్, మల్ రెడ్డి ఇంతియాజ్ ఖాన్, భాస్కర్, కృష్ణ, అశోక్, ముస్లిం సోదరులు, ఇతరులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో రంజాన్ వేడుకలు

విశ్వంభర, అంబర్‌పేట : రంజాన్ సోదరభావం, సహనం, సేవా తత్వాన్ని పెంపొందించే పవిత్ర పండుగని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు పులి జగన్, విజయ్ కుమార్ గౌడ్, పద్మ దుర్గా ప్రసాద్ రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు అఫ్రోజ్ పటేల్, రమేష్ , మోసిన్, అతిక్ తదితరులు పాల్గొని రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

మూసీ సుందరీకరణకు తక్కువ నిధులపై ఆగ్రహం

విశ్వంభర, హైదరాబాదు : మూసీ సుందరీకరణకు రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి బడ్జెట్‌లో కేవలం రూ.1500 కోట్లు మాత్రమే కేటాయించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణకు చేసిన కేటాయింపులు తక్కువగా ఉన్నాయని పర్యావరణవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీగా ప్రచారం చేసిన ప్రాజెక్టుకు అరకొర నిధులు కేటాయించడం పర్యావరణంపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్నదని పేర్కొన్నారు. రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో మూసీకి కేటాయించిన నిధులు తగినవిగా లేవని, ఈ స్థాయిలో నిధులతో నది ప్రక్షాళన, పూడిక తొలగింపు వంటి ప్రాథమిక పనులే సాధ్యం కావని అభిప్రాయపడ్డారు. మూసీని లండన్ థేమ్స్ నదిలా మార్చుతామని చేసిన ప్రకటనలు అమలు దశలో కనిపించడం లేదని విమర్శించారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, తీర ప్రాంతాల అభివృద్ధి, సుందరీకరణ పనులు ఈ నిధులతో ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మూసీ పునరుజ్జీవానికి అవసరమైన పూర్తి స్థాయి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పటాన్‌చెరులో ఘనంగా రంజాన్ వేడుకలు

విశ్వంభర, పటాన్‌చెరు: పటాన్‌చెరు పట్టణ పరిధిలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు మైనార్టీ నాయకులు ఇజాజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కార్మిక నాయకులు నర్ర బిక్షపతి, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ పృథ్వీరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో శాంతి, ఐక్యత, సహనం మరింత బలపడాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం మనుషుల మధ్య ప్రేమ, దయ, సహకారం పెంపొందించే పవిత్ర సమయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పరస్పరం శుభాకాంక్షలుతెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గంప ఆంజనేయులు, నాగసాని రమేష్, నాగసాని నాగరాజు, గోవుల అశోక్, మహమ్మద్ ఇక్బాల్ పాషా, మండపం ఆంజనేయులు, నాగసాని నరేందర్, కోటముల రాజు, రిపోర్టర్ విజయ్ కుమార్, బేకరీ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 2 కోట్లు కేటాయింపు

విశ్వంభర, నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా, చారగొండ మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్లు కేటాయించింది. రామదండు సంస్థ చేసిన కృషి ఫలితంగా ఈ కేటాయించారు. గత 16 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో అపర భద్రాద్రిగా పేరు గాంచిన సిర్సనగండ్ల సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధి కోసం వివిధ రూపాలలో రాష్ట్ర రామదండు అనే హిందుధర్మ సంఘం పోరాటం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. నాగర్ కర్నూల్ జిల్లా, చారగొండ మండల ప్రాంతంలో అత్యంత చరిత్ర గల శ్రీరాముని ఆలయం ఉంది, అయితే ఆ ఆలయం దేశంలోనే మరెక్కడ లేని విధంగా క్షత్రయ రూపంలో స్వామి వారికి మీసాలుండటం ఇక్కడ విశేషం. పేరు ప్రఖ్యాతలున్న దేవాలయం ఉమ్మడి రాష్ట్రంలో విధ్వంసానికి గురైనది, చాలా ప్రాంతాల నుంచి ఎండ్ల పైన శ్రీరామనవమి పురస్కరించుకోని వేలాది మంది అక్కడికి వచ్చి తమ మొక్కులు తీర్చుకునేవాళ్లు, కాలక్రమేపి ఆలయ అభివృద్ధి నోచుకోకపోవటం తో, ఆలయం చుట్టూ ఉన్న అడవి అంతం అయింది మరియు సరైన రవాణా వ్యవస్థకూడ లేకపోవటంతో ఆలయానికి వచ్చే భక్తుల ప్రవాహం తగ్గిన క్రమంలో, ఆ ప్రాంతంలో కొలువుతీరిన రామాలాయం గురించి, ధర్మం గురించి తెలియచేస్తు రామదండు అనే హిందు సంఘం ఆలయం ప్రాచుర్యం పొందడానికి కృషిచేస్తుంది, ర్యాలీలు సేవ కార్యక్రమాలు చేస్తుంది. ఆలయ ప్రసిద్ధిని మరియు ఆలయం అభివృద్ధి చెందుతో ప్రాంతానికి జరిగే లాభాలను ప్రజలకు ఒక వైపు తెలియజేస్తు, మరో వైపు రాష్ట్రప్రభుత్వానికి ఆలయ అభివృద్ధి కోసం అభ్యర్థనలు, దరఖాస్తులు, చాలా పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాలలో ప్రచారం నిర్వహించారు. ఫలితంగా గత సంవత్సరం రాష్ట్రపర్యాటక మంత్రి స్పందించి 2 కోట్లు మౌలిక వసతుల కోసం మంజూరు చేసారు. అట్లానే స్థానీక పార్లమెంట్ సభ్యులు మల్లు రవి 50 కోట్లు పెట్టి అభివృద్ధికి కృషి చేస్తాము అని తెలిపారు. అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, జాతీయ ఉపాధ్యక్షులు డికే అరుణ ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర పథకం ప్రసాద్ స్కీంకి సిఫారస్ చేసారు. శనివారం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు రామదండు రాష్ట్ర రామదండు శాఖా దండు శ్రీనువాస్ గౌడ్, సిర్సవాడ శ్రీనివాస్ ప్రజాప్రతి ఒక ప్రకటన సామాజీక మాధ్యమంలో విడుదల చేసారు. అలాగే ఎంపి మల్లు రవి గారిని కూడ ప్రభుత్వం తో మాట్లాడి 50 కోట్లు ఆలయ అభివృద్ధి కోసం విలైనంత త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. సిర్సనగండ్ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న హిందు ధర్మ సంఘమైన రామదండు ను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రామభక్తులు ప్రశంసలతో అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

విశ్వంభర, సాయిబాబా నగర్: రంజాన్ పండుగ సందర్భంగా సాయిబాబా నగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చాంద్ పాషా ఖలీల్ బహుదూర్ ఖాన్, ఖురేషి బబ్లు రజాక్ ముజాహిద్ ఆసిఫ్,లతీఫ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, రాజు, బుచ్చిరెడ్డి, సంజీవ్ శంకర్ టైగర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

నాగర్ గూడా చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

విశ్వంభర, షాబాద్: షాబాద్ మండలంలోని నాగర్ గూడా చౌరస్తాలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గురు స్వామి శ్రీనివాస్ గౌడ్, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు.

కొంపల్లిలో "హివాగ" లగ్జరీ బ్యూటీ క్లినిక్ ప్రారంభం

విశ్వంభర, హైదరాబాద్ : దేశంలో బిగ్గెస్ట్ లగ్జరీ బ్యూటీ క్లినిక్‌గా ప్రసిద్ధిగాంచిన "హివాగ" కొత్త బ్రాంచ్ శనివారం కొంపల్లిలో ఘనంగా ప్రారంభమైంది. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో "హివాగ" ఫస్ట్ బ్రాంచ్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేశారు. ఇప్పుడు కొంపల్లిలో రెండో బ్రాంచ్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా "హివాగ"కు ఇది 8వ బ్రాంచ్ కావడం విశేషం. ఈ క్లినిక్ కు హరిత రెడ్డి సతి సీఈఓగా, రామ్ మోహన్ రెడ్డి సతి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్లినిక్ లో నిపుణులైన డెర్మటాలజిస్టుల ఆధ్వర్యంలో మెన్, వుమన్ కు ట్రీట్ మెంట్స్ అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా సీఈఓ హరితరెడ్డి సతి మాట్లాడుతూ.. హైదరాబాద్ లో మూడేళ్ల క్రితం ఫస్ట్ బ్రాంచ్‌ను గచ్చిబౌలిలో స్టార్ట్ చేశాం. ఇప్పుడు సెకండ్ బ్రాంచ్‌ను కొంపల్లిలో ప్రారంభించుకోవడం సంతోషం తోపాటు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మొత్తంగా ఇది తమ క్లినిక్‌కు 8వ బ్రాంచ్. "హివాగ" లగ్జరీ బ్యూటీ క్లినిక్ లో అన్ని రకాల స్కిన్, హెయిర్ ట్రీట్ మెంట్స్ ఆడ, మగవారికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిపుణులైన డెర్మటాలజిస్టుల ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రీట్ మెంట్‌కు వచ్చేవారికి తాము ఎంతో బాధ్యతగా సేవలందిస్తామన్నారు. పర్మినెంట్ మేకప్, బ్రైడల్ మేకప్, పర్మినెంట్ హెయిర్ రిమూవల్..ఇలా ఎన్నో రకాల ట్రీట్ మెంట్స్ మా దగ్గర అందుబాటులో ఉన్నాయి. ప్రతి కస్టమర్ కు వారి అవసరాల మేరకు ప్యాకేజ్ లు ఉన్నాయి. అందుబాటు ధరల్లో ట్రీట్ మెంట్స్ అందిస్తున్నాం. మధ్య తరగతి వారు కూడా ట్రీట్ మెంట్ చేయించుకునేలా తమ క్లినిక్ ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. వైజాగ్ నుంచి తమ ప్రయాణం ప్రారంభమైందని, నెక్ట్స్ తిరుపతి, భీమవరం, కాకినాడలో కూడా బ్రాంచెస్ స్టార్ట్ చేయబోతున్నట్లు తెలిపారు. తమకు ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామంలో పగిళ్ల దుర్గమ్మ ఇటీవల మృతిచెందగా, విషయం తెలుసుకొన్న బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెల్లి లింగస్వామి, మోటే శ్రీను, బాతురాజు దుర్గయ్య, దావులూరి బాలయ్య, రేపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాగర్ గూడా చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

విశ్వంభర, షాబాద్: షాబాద్ మండలంలోని నాగర్ గూడా చౌరస్తాలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గురు స్వామి శ్రీనివాస్ గౌడ్, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు.

గరికపాటి పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

విశ్వంభర, సంగారెడ్డి: పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ, ప్రవచనాల పేరుతో విద్యార్థులపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం పూర్తిగా అమానవీయమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని అవమానించడమేనని అన్నారు. పేద పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని వ్యాఖ్యానించడం వారి పేదరికాన్ని ఎగతాళి చేయడమేనని విమర్శించారు.దేశవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల హాజరు పెరగడానికి, చదువు మానివేతలను తగ్గించడానికి, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడానికి కీలక పాత్ర పోషిస్తున్నదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి పథకాన్ని అవహేళన చేయడం గరికపాటి అజ్ఞానాన్ని, బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తుందని అన్నారు. దేశంలో తల్లులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న సమయంలో, విద్యార్థులకు అందించే గుడ్డును అవమానకరంగా వ్యాఖ్యానించడం ఆకలి, పేదరికాన్ని కించపరచడమేనని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని, దానిని "బిచ్చం"గా అభివర్ణించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న భారీ రాయితీలపై స్పందించని గరికపాటి, పేద విద్యార్థులకు అందించే భోజనంపై విమర్శలు చేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది.